# డీపన్ జోకర్

— బెహరా వెంకట సుబ్బారావు



రాత్రి పదకొండు గంటలు ఫోన్ రింగవుతోంది. వరండా మీద దాటింది. ఆ నగరంలోని సిటీ చాటుగా నిలబడి బీడీ కాల్చు క్లబ్ చాలా బిజీగా వుంది. క్లబ్ కొంటూన్న క్లబ్ బోయ్ రావులు

మరోసారి విసుక్కున్నాడు. దమ్ము గట్టిగా పీల్చాడు ఫోన్ వైపు

చేయక పోతే 'అయ్యగార్ల'కు డిస్టర్బెన్సు. తనను తిడతారు.



చూస్తూ. ఫోన్ మ్రోగుతూనేవుంది. బీడీని మరోసారి పీల్చాడు. ఆన్సరు

మరో దమ్ము లాగి బీడీని చూసాడు. ఇంకా చాలా వుంది. అవతలకి

విసిరేయబోయి దానిని ఆర్పి గోడ వారగా వుంచి ఫోను దగ్గరకి పరు గెత్తుకొని వెళ్లాడు.

ఆ ఫోను అలాంటి సమయంలో అన్సరు చేయడం అంటే రావులికి అగ్ని పరీక్షలాంటిది. 'పలానా వారున్నారా?' అని అడుగుతారు. తాను ఠకీమని జబాబు చెప్పలేడు- చెప్పకూడదు కూడా. 'చూసి చెబుతా సార్!' అనాలి. ఆ తర్వాత ఆ 'అయ్యగార్ని' కల్సుకొని వారు చెప్పమన్నట్లు పాక చక్యంగా చెప్పాలి. అది వాడి ప్రధానమైన పనుల్లో ఒకటి. తరుచుగా ఎవ రెవరికి ఎక్కడ నుంచి కాల్సు వస్తాయో వాడికి తెలుసు. 'ఎవరు పిలుస్తున్నారో? ఎవర్ని పిలుస్తు న్నారో?' అనుకొంటూ రిసీవర్ను అందుకొని "హలో!" అన్నాడు.

"............?"

"చూసి చెబుతా సార్!" మామూలు ధోరణిలో అనేసి హాల్లోకి నడిచాడు. హాల్లో అన్ని టేబుల్సూ కిటకిట లాడుతూ వున్నాయ్. హాలంతా పరికించి చూసాడు.

ఆల్‌కౌంట్ మున్ఫయి రెండు రూపాయిలూ ఎదురుగా వున్న హోటలు ప్రొప్రయిటర్ నాయర్ ముందుకు విసిరాడు చంద్రశేఖరం.

రావులు అయ్యగార్ని సమీపించే టప్పుడు వారి మూడ్సును బాగా గమనిస్తాడు. ఆపైన వీలు చూసుకొని అతి వినయంగా నెమ్మదిగా చెబుతాడు. తన కళ్ళెదురుగా అప్పుడే ఆల్ కౌంటు యిచ్చిన అయ్యగార్ని పలకరించడం అంటే సాహసమే మరి! అందులోనూ ఫోనులో పిలుస్తున్నారని చెప్పాలి. నెమ్మదిగా వెళ్ళి చంద్రశేఖరం బాబుకి వెనుకగా నిలబడ్డాడు. చంద్రశేఖరానికి ఫోను కాల్ వచ్చిందనీ, తమకు కాదనీ నిర్ధారించుకొని నిట్టూర పడ్డారు కొందరు.

"సార్!" అని అతి నెమ్మదిగా పిలిచాడు రావులు.

పై చేయి కంట్రాక్టర్ కనకారావ్ జాక్‌పాట్ పంచుతూంటే- చూస్తున్న చంద్రశేఖరానికి రావులి మాటలు వినిపించలేదు.

"ఈసారి జాక్‌పాట్ చంద్రశేఖరం కొట్టాలి!" అన్నారు ఇంజనీరు జగన్నాథంగారు.

'కార్డ్సు పంచేలోగా లేచి వచ్చి ఒకసారి ఫోను అన్సరు చేస్తే బావుణ్ణు!' మనసులో అనుకున్నాడు రావులు.

"సార్! తమర్ని పిలుస్తు న్నారు!" ధైర్యం చేసి గట్టిగా అన్నాడు. అయినా ఆయన విని పించుకో లేదు. కార్డ్సు పంపకం

పూర్తయింది. ఓపెన్ కార్డు తిరగ వేసాడు కనకారావ్.

"ఓపెన్ జోకర్!" అంతా గొల్లుమన్నారు.

జాక్‌పాట్‌లో ఓపెన్ జోకర్! అంతా చంద్రశేఖరానికి కంగ్రాచ్యు లేషన్స్ చెప్పారు. చంద్రశేఖరం మొహం విప్పారింది.

"సార్!" ఈ సారి ధైర్యంగా గట్టిగా పిల్చాడు రావులు.

"వస్తానని చెప్పు!" జవా బిచ్చాడు.

ఆ కబురు అందించడానిక్కి ఫోన్ దగ్గరకి వెళ్ళాడు రావులు.

ఆ క్లబ్ కేవలం పెద్దవారి కోసమే వుద్దేశించబడింది. పెద్ద వారంటే వయసు మళ్ళిన వారు కాదు. డబ్బు సత్తా వున్నా లేక పోయినా పెద్ద స్టేక్‌లో డబ్బును నిర్లక్ష్యంగా విసిరే వారికే ప్రవేశం. రావులు ఆ క్లబ్‌లో పది సంవత్స రాలుగా పని చేస్తున్నాడు. మెంబర్సు ఎందరో వస్తూఉంటారు, జారుకొంటూ వుంటారు. తన కళ్ళ ముందే ఎంతో మంది ఫకీర్లు అయిన వారున్నారు. శనివారం వస్తే భయం రావులికి. తెల్లవార్లూ వుండాలి. వాళ్ళు చెప్పే పనులన్నీ చేయాలి. చిల్లర డబ్బులు మిగుల్తూ వుంటాయ్. కానీ తెల్లవార్లూ వాళ్ళతోబాటు మేల్కొని వుండాలి. గోడ గడియారం వంక మరోసారి చూసాడు. పన్నెండు గంటలకి పది నిముషాలు తక్కువ. సిగరెట్సు తెమ్మని ఆర్డరు వేసాడొక బాబు. వీధి చివరకు పోయి సిగరెట్సు తెస్తూంటే మరలా ఫోన్ మ్రోగ డం మొదలు పెట్టింది. 'ఈ సారి ఏ బాబుకో?' అనుకొంటూ ఫోన్ ఆన్సరు చేసాడు. రిసీవర్ను ప్రక్కగా పెట్టి టేబులు దగ్గరకి వెళ్ళాడు.

ఓపెన్ జోకర్‌తో ఆల్‌కౌంట్ అయ్యాడు చంద్రశేఖరం. ఫాంటు జేబులోంచి వంద రూపాయిల నోటును తీసి ఆట పంచిన కనకా రావు ముందుకి విసిరాడు. ఆ దృశ్యం కళ్ళారా చూసిన రావులుకి పై ప్రాణాలు పైనే పోయాయ్. ఫోన్ సందేశం ఎలా చెప్పడం?

'అమ్మగారికి జ్వరంగా వుందిట- అర్జంటుగా రమ్మంటున్నారు.' అని చెప్పగలడా? చెప్పాలని ప్రయ త్నించాడు గానీ, మాటలు పెదవి దాటి రాలేదు. సిగరెట్సును హోల్తా ఫీసరుగారికి అందించి చంద్రశేఖరం గారి మూడ్సుని గమనిస్తూ నిల బడ్డాడు. క్రింద చేతిని వున్న మరో కంట్రాక్టరు రాఘవయ్యను అప్పు అడిగేడు కాబోలు! ఆయన మూడు

వంద రూపాయిల నోట్లను చంద్ర శేఖరానికి అందించారు. ఎంతో అనుభవంవున్న రావులు,'యిప్పుడు చెప్పి లాభం లేదు' అనుకొన్నాడు. పావుగంట క్రితం అయ్యగారు చెప్పినట్లుగా చెప్పాలనుకొన్నాడు. అలాగుననే చెప్పాడు. తిరిగి వరండా చేరుకొన్నాడు.

మరో పావు గంట గడిచింది. ఒక కారు వచ్చి క్లబ్ ఆవరణలో ఆగింది. కారులోంచి ఆయన దిగుతూంటే పరీక్షగా చూసాడు. క్లబ్ మెంబరు కాదు. ఎవరో కొత్త వ్యక్తి.

"చంద్రశేఖరం గారున్నారా?" వరండా మీద వున్న రావుల్ని అడిగారాయన.

"చిత్తం! లోపలవున్నారండి!"

ఆయన లోనికి వెళ్ళడాన్కి తటపటాయించారు.

కిటికీలోంచి లోపలికి చూసాడు రావులు. ఎవరో షో చేసారు. కొందరు లేచి నిలబడ్డారు. అంతలో బూట్ల శబ్దం వినిపించింది. గుమ్మం వైపు చూసారిద్దరూ. చంద్రశేఖరం మెట్లు దిగుతూంటే ఎదురుగా మెట్లెక్కి చెప్పారాయన-

"అమ్మగారికి ఫిట్సు వచ్చాయ్! డాక్టరు వచ్చి వెళ్ళాడు! ఇంకా తెలివి రాలేదు!" అని.

అతని చెంప ఛెళ్ళుమంది. మసక వెలుతుర్లో వున్న రావులు తన చెంపను తడుముకొన్నాడు. దెబ్బ తిన్న వ్యక్తి మాట్లాడలేదు. కారు డోరు తెరిచి డ్రైవింగ్ సీటులో కూర్చున్నారు చంద్రశేఖరంగారు. ఆ వ్యక్తి మౌనంగా వెనుక డోరు తెరిచి కూర్చున్నాడు. కారు కదిలింది.

* * *

ప్రతి సంవత్సరం వలెనే ఆ యేడు కూడా స్వాతంత్ర్య దిన సందర్భంగా ఆ కాలేజీ డిబేట్స్, గేమ్స్, వక్తృత్వపు పోటీలు నిర్వహించింది. స్వాతంత్ర్య దినం నాడు బహుమతి ప్రధానోత్సవానికి హాజరైన ప్రత్యేకాహ్వానితుల్లో మున్సిపల్ ఛైర్మన్ చౌదరిగారు ఒకరు. ఛైర్మన్‌గారిని బహుమతి ప్రధానం చేయమని కోరారు ప్రిన్సిపాల్‌గారు. హర్షధ్వానాల మధ్య బహుమతులు అందజేయబడ్డాయ్. అంతా అయ్యాక వేదికపై తన ప్రక్కనే నిలబడి వున్న ప్రిన్సిపాల్‌గారిని అడిగారు ఛైర్‌మన్ గారు-ఆఖరిసారిగా మరొక బహుమతిని గ్రహించిన ఆ స్టూడెంటును చూపిస్తూ—

"ఆ అబ్బాయి ఎవరండి? చాలా బహుమతులు గెల్చుకొన్నాడు?" అని.

ఒక్క క్షణం మందహాసం చేసి సగర్వంగా చెప్పారు ప్రిన్సిపాల్‌గారు-

"మన కాలేజీలోనే పని చేసి రెండేళ్ళ క్రితం రిటైర్ అయ్యారు లెక్చరర్ రఘుపతిరావుగారు! తమకు తెల్సే వుంటుంది! వారి 'అబ్బాయి ప్రతాప్‌కుమార్!"

ఛైర్మన్‌గారు అమితానందం పొందారు.

"అలాగా!" అన్నారు.

"ఈ అబ్బాయి బియ్యే సెకం డియర్ చదువుతున్నాడు. ఆట పాటల్లోనే గాదు, చదువులో కూడా అన్నింటిలో ఫస్ట్. బ్రిలి యంట్ స్టూడెంట్. యూనివర్శిటీ ఫస్టు వస్తాడనుకొంటున్నాం. మన కాలేజీ గర్వించదగ్గ స్టూడెంటు."

ఛైర్మన్‌గారి ఆనందానికి అవధు ల్లేవు. ప్రిన్సిపాల్‌గారిని దగ్గరగా పిల్చి ఏదో చెవిలో చెప్పారు.

"ప్రతాప్‌కుమార్ మరోసారి స్టేజిపైకి రావాలి!" మైక్‌లో పిల్చారు ప్రిన్సిపాల్‌గారు.

"ఛైర్మన్‌గారు అతని ప్రతిభకు మెచ్చి ఒక గోల్డు రింగ్‌ను బహూక రిస్తున్నారు!" అనౌన్స్ చేసారు.

ఆ ప్రాంగణం కరతాళ ధ్వను లతో ఒక పావుగంట సేపు మారు మ్రోగింది.

ప్రతాప్‌కుమార్, అతని చెల్లెలు సుజాతా ఇల్లు చేరారు. జరిగిం దంతా తండ్రికి వివరించింది సుజాత. అన్నయ్యను ఛైర్మన్ ఎలా కౌగలించుకున్నారో, రింగును వ్రేలికి ఎలా తొడిగారో అంతా యాక్షన్‌చేసి చూపింది. తనకెదు రుగా వినయంగా నిలబడి వున్న తనయుణ్ణి చూసి పుత్రోత్సాహం పొందారు రిటైర్డు కాలేజీ లెక్చ రర్ రఘుపతిరావుగారు.

" 'యూనివర్సిటీలో ఫస్టు రావాలని అభిలషిస్తున్నా' అని ఛైర్మన్‌గారు అన్నారు నాన్న గారూ!" చెప్పింది సుజాత.

"అందరి దృష్టి మన ప్రతాప్ మీదనే పడినట్లుంది. వాడికి దిష్టి తీయాలి!" అన్న భార్యతో-"అవు నవును! నీ కళ్ళూ నా కళ్ళూ కూడా పడ్డాయ్!" అని వేళాకోళం చేసారు రఘుపతిరావుగారు.

తల్లీ పిల్లలు అక్కడ నుండి నిష్క్రమించగానే ఉత్తరీయంతో కళ్లు అద్దుకున్నారు.

అవును! ఛైర్మన్ చౌదరి తన చిన్ననాటి స్నేహితుడు. తనన్నా, తన కుటుంబం అన్నా ఎనలేని అభిమానం! తనతో ఎస్సెల్సీ వరకూ చదివాడు. కాలేజీలో చేరాక వాళ్ళతోనూ, వీళ్ళతోనూ తిరిగి చదువుపై శ్రద్ధ తగ్గించాడు. బాగా వున్న వారు కాబట్టి అతని తండ్రి లెక్క చేయలేదు. అప్పట్లో

చౌదరి తండ్రికి ఆ టవున్ లో సినిమా హాల్సూ, నాలుగు బస్సులూ ఉండేవి. ఉండడానికి పెద్ద మేడ. పట్నంలో బాగా పలుకుబడి వున్న వ్యక్తి. ఆ ఆస్తికి ఒక్కడే వారసుడు. తండ్రి చనిపోయాకగానీ చౌదరికి బుద్ధి రాలేదు. ఆ తర్వాత వ్యాపారంలో పడి చక్కగా రాణించాడు.

* * *

ఇంటికి చేరిన చౌదరిగారికి మనసు మనసులో లేదు. ప్రతాప్ కుమార్ తన కళ్ళెదురుగా లీలగా కన్పిస్తున్నాడు. స్నేహితుని కొడుకు ప్రయోజకు డయ్యాడు. మరి తన కుమారుడు? ఆఖరి సంతానం కావడంవల్ల తల్లి అతి గారాబంగా పెంచింది. చదువు అబ్బలేదు. తమ వద్ద వుంటే పాడైపోతాడని రాజమండ్రిలో తన బావమరిది దగ్గర వుంచి చదివిస్తున్నాడు. క్రిందటి నెల రాజమండ్రి వెళ్ళినప్పుడు తెల్సింది- అబ్బాయి చదువు ఎలా సాగుతోందో! ఎందుకూ పనికి రాకుండా పోతాడనే బెంగ పట్టుకొంది చౌదరిగారికి. ఆ ఆస్తి పాస్తు లుంటే మాత్రం? చదువుకి వున్న విలువ దేనికీ వుండదు! కనీసం బియ్యే అయినా లేక పోతే ఎలా? అబ్బాయిని తిరిగి రప్పించాలి. ప్రతాప్‌తో కల్సి చదువుకొంటాడు. రఘుపతిరావుతో ఆ విషయం మాట్లాడాలనుకొన్నారు.

మర్నాడుదయం యింటి ముందు కారు ఆగడంతో ఆశ్చర్యపోతూ, వీధి గుమ్మంలోకి వెళ్ళారు రఘుపతిరావుగారు. ఛైర్మన్ చౌదరిగారు ఠీవిగా కారు దిగుతూంటే ఎదురుగా వెళ్ళి చేతులు జోడించి నమస్కరించారు.

రఘుపతిరావుగారి చేతుల్ని పట్టుకొన్నారు ఛైర్మన్‌గారు.

"మనలో మనకీ మర్యాదలెందుకయ్యా? ఇలాంటి మర్యాదలూ, మన్ననలూ మనిద్దరి మధ్యా వున్న సన్నిహిత్యాన్ని దూరం చేస్తాయ్!" అంటూ వారించారు.

చౌదరిగారి పెద్ద మనసుకు ముగ్ధులయ్యారు రఘుపతిరావుగారు. వారిని గదిలోనికి తోడ్కొని వెళ్ళారు. సుజాత, ప్రతాప్ కుమారు లిద్దరూ వచ్చి ఛైర్మన్‌గారికి నమస్కరించారు.

"ముత్యాల్లాంటి పిల్లల్ని కన్నావయ్యా!" అన్నారు ఆప్యాయంగా- ఆ అన్నా చెల్లెళ్ళ నిద్దర్నీ చూస్తూ.

రఘుపతిరావుగారు మందహాసం చేసారు. పెదవులు చిన్నగా వణికాయ్.

"మేం కాలేజీకి వెళ్తున్నాం నాన్నగారూ!" చెప్పారు పిల్లలు.

"మంచిదమ్మా! వెళ్ళండి!" అన్నారు చౌదరిగారు. తన కళ్ళతోనే వెళ్ళ మన్నట్లుగా సైగ చేసారు రఘుపతి రావుగారు. వెళ్తున్న పిల్లల్ని చూస్తూ-

"పిల్లల్ని బాగా తీర్చి దిద్దా వయ్యా!" మరోసారి మెచ్చు కొన్నారు చౌదరిగారు.

"అక్కడికి నీ పిల్లలు పాడైనట్లు! పెద్దాడ్ని డాక్టరు చేసావ్! రెండో వాడ్ని ఏం చేయ దల్చు కొన్నావో మరి?" వేళాకోళం చేసారు రఘుపతిరావుగారు.

"అదేనయ్యా! రెండో వాడు ఏమై పోతాడో అనేదే నా దిగులు!" ఆర్ద్రంగా వచ్చాయి చౌదరిగారి నోటి వెంట.

ఆశ్చర్యపోయారు రఘుపతి రావుగారు.

"ఏం? రాజమండ్రిలో మీ బావ మరిది దగ్గర చదువుతున్నాడని చెప్పావ్!" అన్నారు.

"చదువుకొంటున్నాడనే యింత వరకూ అనుకొన్నా. మొన్న రాజ మండ్రి వెళ్ళి వచ్చా. మా బావమరిది వివరంగా చెప్పాడు- చంద్రం ఎందుకూ పనికి రాకుండా పోతాడని. చదువు ఎలాగూ లేదు; పైగా చెడు అలవాట్లు అబ్బుతున్నా యని చెప్పాడు. నేనే మనుకొంటానో అని వివరంగా చెప్పి వుండడు. ఇక్కడ తల్లిదగ్గర మారాం చేస్తూ సరిగా చదవడంలేదని అక్కడికి పంపా. అక్కడ కూడా అంతే! మరలా మన కాలేజీకి తీసుకొని రావాలను కొంటున్నా! ఇక్కడ మీ వాడితో తిరిగితే చదువు మాటెలా వున్నా, పూల వాసన దారానికి అంటినట్లు కాస్త మంచి బుద్ధులైనా అబ్బుతాయని ఆశ! నీ పిల్లలతో బాటు వాడికీ నాలుగుముక్కలు చెబుతావని...!" అని ఆగారు చౌదరిగారు.

"పాఠాలు చెప్పే ఓపిక పోయింది చౌదరీ! సరే, తీసుకొని రా!"

"ఆ మాటలు చాలు రఘుపతీ!" అంటూ లేచారు ఛైర్మన్‌గారు.

* * *

ప్రతాప్ స్టూడెంట్సు యూని యన్ గది చేరేసరికి వరండా మీద చాలా మంది స్టూడెంట్సు గుమి గూడి వున్నారు. గదిలో మరో నలుగురితో మంతనాలు జరుపు తున్నాడు చంద్రం. ప్రతాప్‌ని చూడగానే ఒక కుర్చీ ఖాళీ చేసి యిచ్చి కూర్చోమన్నారు. చంద్రాని కెదురుగా కుర్చీలో కూర్చున్నాడు ప్రతాప్.

"మన యూనియన్ శక్రటరీకి

నేను పోటీ చేస్తున్నాను!" చెప్పాడు చంద్రం.

"అది మొన్ననే చెప్పావుకదా?" అన్నాడు ప్రతాప్.

"దానికి నీ సహాయం కావాలోయ్!"

"సెర్టన్లీ?"

"నీవు కూడా పోటీలో నిలబడాలి!"

"నీమీదా?" ఆశ్చర్యంగా అడిగాడు ప్రతాప్.

అతని అమాయకపు ప్రశ్నకి గలగలా నవ్వాడు చంద్రం.

"నీ వొఠ్ఠి పుస్తకాల పురుగువే అనుకొన్నా! లోకజ్ఞానం లేని వాడివనుకోలేదోయ్! మన ప్రత్యర్థి రామ్మూర్తి ఓడాలీ, నేను గెలవాలీ అంటే నీవుకూడా నిలబడాలి. నీ మీద మన కాలేజీ స్టూడెంట్సుకి మంచి ఒపీనియన్ వుంది.ముఖ్యంగా లేడీ స్టూడెంట్సుకి నీ మీద అభిమానం వుంది.రామ్మూర్తి మీ కులం వాడే కాబట్టి మీ వాళ్ళ ఓట్లను చీల్చి నీవూ కొన్ని సంపాదించాలి. మీ ఓట్లు చీలితే నాగెలుపు ఖాయం!"

ప్రతాప్ మాట్లాడలేదు. ఆలోచనలో పడ్డాడు. చదువే ధ్యేయంగా వున్నా డింతవరకూ. ఇటువంటి గొడవల్లో ఎన్నడూ జోక్యం చేసుకోలేదు.

"ఎలాంటి గొడవల్లో నూ చొరబడకుండా, నీ చదువు నీవు చూసుకో! మనలాంటివాళ్ళు చదువుకొనేది జ్ఞానం సంపాదించడానిక్కాదు- వుద్యోగం కోసం! కాబట్టి మంచి ప్రవర్తన కలిగి వుండాలి. ఫస్ట్ రాంక్ లో పాసయితే ఉద్యోగం వస్తుంది. మన కుటుంబాన్ని పోషించే భారం నీది!" అని తండ్రి యిదివరకు ఎన్నో సార్లు అన్నారు. ఆ మాటలు ఎప్పుడూ చెవిలో ప్రతి ధ్వనిస్తూనే వుంటాయ్అతనికి.

"ఏమిటోయ్ అలా బెదిరిపోతున్నావ్? మేమున్నాంగా! ఖర్చులు నీవేమీ పెట్టుకోనవసరం లేదు. నేనే భరిస్తాను" అన్న చంద్రం మాటలు విన్పించినా ఏమీ చెప్పలేని స్థితిలో పడ్డాడు ప్రతాప్.

"ఏవిఁటి ప్రతాప్! నీ వింత పిరికి వాడవనుకోలేదు." ఎగదోసాడొక స్టూడెంటు.

"అహ! అదికాదు. నాకీ రాజకీయాలూ, ఎలక్షన్లూ అదీ నచ్చవ్ చంద్రం! అయామ్ వెరీ సారీ!" అనేసి లేవబోయాడు. భుజం మీద చేయి వేసి కూర్చోబెట్టాడొకడు. చంద్రం మరలా చెప్పడం మొదలు పెట్టాడు-

"ఇదేం ఎసెంబ్లీకీ, పార్లమెంటుకీ ఎలక్షన్ ఏవిఁటోయ్?

సింపుల్ యూనియన్ ఏక్టివిటీస్. ఏ యాక్టివిటీ లేకపోతే స్టూడెంటు షైన్ అయ్యేది ఎట్లా? అయినా నీవు గెలుస్తానని భయపడుతున్నావా? గెలిస్తే మరీ మంచిది. మన కాండేటు గెలవడమే మనకు కావల్సింది. ఇదిగో ఈ వెయ్యి రూపాయిలూ నీ దగ్గర వుంచు. ఇది కేవలం నీ స్వంత ఖర్చులకి మాత్రమే! ప్రోపగాండాకి అయ్యే ఖర్చులన్నీ వేరేగా నేనే భరిస్తాను."

నోట్ల కట్టలను బయటకు తీసి ప్రతాప్‌కి ఎదురుగా టేబిలు మీద వుంచాడు చంద్రం.

వెయ్యి రూపాయిలు! ప్రతాప్ కళ్ళు జిగేల్ మన్నాయ్. తన జీవితంలో ఎన్నడూ అంత డబ్బును తాకలేదు. కనీసం చూడనైనా లేదు. చెల్లెలు పెళ్ళి మరో నెలలో జరుగబోతోంది. డబ్బు చాలక తండ్రి చాలా యిబ్బంది పడుతున్నాడు. అంతలా బ్రతిమాలుతున్న స్నేహితుని కోరికను మన్నిస్తే ఏం పోయింది? ఎట్టకేలకు సరే అనక తప్పలేదు.

"నీ గెలుపే ఖాయం అన్న భ్రాంతి అందర్కీ కలుగజేయాలి!" హెచ్చరించాడు చంద్రం.

ఎలక్షన్ జరిగిపోయింది. చంద్రం గెలిచాడు. చంద్రాన్ని వూరేగించారు. విజయోత్సవంలో పార్టీ చేసాడు చంద్రం. అపతలి పార్టీ వాళ్ళు కూడా చేరి నానా రభసా చేసారు. మాటామాటా అనుకొన్నారు. ఆ తర్వాత పోట్లాటకు దిగారు. చేతికందిన వస్తువుల్ని ఒకరి మీదికి ఒకరు విసురుకొన్నారు. సమయానికి ప్రిన్సిపాల్ రావడంతో చల్లబడింది. ఎవరి మటుకి వారు జారుకొన్నారు.

* * *

"హామ్మార్తి మన రాజారావుని కొట్టాడుట. వాడి అంతు చూడాలి!" ఆవేశపడ్డాడు చంద్రం.

"మనం నలుగురమూ వెళ్ళి వాడ్ని అడగాలి. వాడు చెప్పేదేమిటో వినాలి." సలహా ఇచ్చాడొక స్టూడెంటు.

"నో-నో! దెబ్బకు దెబ్బ తీయాల్సిందే!" వురికాడొక మిత్రుడు.

"ప్రిన్సిపాల్ గారికి రిపోర్టు చేద్దాం" అన్నాడు ప్రతాప్.

"ప్రిన్సిపాల్ ఏం చేస్తాడోయ్! రోడ్లమీదా, సినిమా హాల్సు దగ్గరా మనం గొడవలు పడితే ఆ తగవులు తీర్చడానికే వున్నాడా ప్రిన్సిపాల్? దెబ్బకి దెబ్బా తీయాల్సిందే!" దురుసుతనం ప్రకటించాడొకడు.

"అవును అదే పద్ధతి." తన

వుద్దేశాన్ని బయట పెట్టాడు చంద్రం ఎంతో ఉత్సాహంగా..

ప్రతాప్‌కి వాళ్ళ పోకడలు నచ్చ లేదు.

"లేదు చంద్రం! మీ రనవస రంగా వుద్రేకపడకండి. అసలు జరిగిన విషయం ఏమిటో తెల్సుకో కుండా తొందరపడటం శ్రేయస్కరం గాదు."

"అయితే వెళ్ళి బ్రతి మాల్తామా?" అన్నా డొకడు.

"దెబ్బలు తినడమే గాకుండా పైగా యిదొకటా?" వేళాకోళం చేసాడు మరియొక స్టూడెంటు.

"పెద్ద మనిషిగా వెళ్ళి అసలు జరిగిన విషయం తెల్సుకోవాలి. అదే నా వుద్దేశం!" చెప్పాడు ప్రతాప్.

"ఎవరు వెళ్తారు? నీ వెళ తావా?" అడిగాడొకడు.

"ఆఁ- వెళతాను! నాకేం భయం లేదు!" తన సంసిద్ధతను తెలియ జేసాడు ప్రతాప్.

"నీతోబాటు నలుగుర్ని తీసు కొని వెళ్ళు! ఎందుకైనా మంచిది" అన్నాడు చంద్రం.

"వాళ్ళు నన్నేం చేస్తారు?" అన్నాడు ప్రతాప్.

"చేస్తారని కాదు- సహాయం కోసం! నేను కూడా వస్తాను. రాత్రి వెళ్దాం- భోజనాలు అయిన తర్వాత."

"సరే!" అన్నాడు ప్రతాప్.

బాగా రాత్రి అయ్యాక నలుగురు స్టూడెంట్సుతో కలిసి బయల్దేరాడు ప్రతాప్. తండ్రిని చూడ్డానికి హాస్పిటల్‌కు వెళుతున్నాననీ, తర్వాత వస్తాననీ కబురు పంపాడు చంద్రం.

హాస్టల్ గేటు దగ్గర ఆగారు.

ప్రతాప్‌ని గేటు దగ్గరే వుండమన్నారు వారు నలుగురూ.

ముందు తాము మాట్లాడతామనీ, ఆ తర్వాత అవసరం అయితే పిలుస్తామనీ చెప్పారు.

వెళ్తున్న ఆ నలుగురివైపూ చూస్తూ నిలబడి వుండిపోయాడు ప్రతాప్.

పది నిమిషాలు గడిచాయి.

హాస్టల్లో నుంచి అరుపులూ, కేకలూ వినిపించాయి.

కంగారు పడ్డాడు ప్రతాప్.

గబగబా లోనికి పరుగెత్తాడు.

కిటికీ లోంచి గదిలోకి చూసాడు.

ఒకడి మొహం పూర్తిగా కాలిపోయింది. హాహాకారాలు చేస్తూ విలపిస్తున్నాడు.

ఇంకొకడు బాధకు తట్టుకోలేక నేలపై దొర్లి దొర్లి ఏడుస్తున్నాడు.

(మిగతా కథ 45వ పేజీలో)

అంతలో ఎవరో వచ్చి ప్రతాప్‌ని పట్టుకున్నారు. అతని చేతిలో వున్న సంచిని లాక్కొని చూసారు. అందులో యాసిడ్ బల్బులున్నాయి. పరధ్యాన్నంగా వున్న ప్రతాప్‌కి అంతవరకూ తన చేతిలో సంచి ఉన్నట్టే తెలీదు. అప్పుడు జ్ఞప్తికి వచ్చింది. ఆ నలుగురూ లోనికి వెళుతూ తన చేతికి ఒక సంచి అందించినట్లు.

* * *

ఆరు నెలలు జైలు జీవితం అనుభవించి బయటపడ్డాడు ప్రతాప్. తనయుని జీవితం బ్రద్దలయిందని మంచాన పడిన రఘుపతిగారు మరణించారు. ప్రభుత్వోద్యోగానికి అర్హత కోల్పోయిన ప్రతాప్ పొట్ట చేత పట్టుకుని పల్లెలూ పట్నాలూ తిరగసాగాడు. సంవత్సరాలు గడుస్తున్నాయి. ఆఖరికి హైదరాబాద్ చేరుకున్నాడు. తనకు తెల్సిన మిత్రుడొకడు ఒక పెట్రోల్ బంక్‌లో పని ఇప్పించాడు.

* * *

బాగా సాయంత్రం అయింది. పెట్రోల్ బంక్‌కి ఒక కారు వచ్చి ఆగింది. పని కుర్రాడు లేడు. పెట్రోల్ పంప్ చేయడానికి. అంతలో రోడ్డంతా జన సమూహంతో నిండిపోయింది. ఆ సిటీలోని కాలేజీలన్నీ ఆ రోజునుంచి మూసివేయబడ్డాయి. ఒక కాలేజీ ప్రిన్సిపాల్‌కీ, యూనియన్ సెక్రటరీకి మాటా మాటా వచ్చిందట. చిలికి చిలికి గాలివాన అయి కూర్చొంది. విద్యార్థులంతా బారులు తీర్చి సిటీ అంతా తిరగడం మొదలు పెట్టారు. అరుపులు, కేకలు, స్లోగన్లూ! రోడ్డంతా విద్యార్థులతో నిండిపోయింది. వారికి కాపలాగా పోలీసులు. విద్యార్థుల్లో ఉద్రేకం కట్టలు తెంచుకుంది. గొంతులు చించుకుని అరుస్తున్నారు.

'ఆగండి! మీ అమూల్యమైన కాలాన్ని ఇలా వృథా చేసుకోకండి. ఉద్రేకాలకు లోనై మీ బంగారు భవిష్యత్తు చేజేతులా నాశనం చేసుకోకండి. మీ తల్లిదండ్రులు కన్న కలల్ని కల్లలు చేయకండి.'

అని అరవాలనిపించింది ప్రతాప్‌కి. కాని నోరు పెగల్లేదు. మాటలు బయటకు రాలేదు. ఆ ఊరేగింపును చూస్తూ నిలబడి వుండిపోయాడు. విద్యార్థులు కదిలారు. ఆ వెనుక కొంతమంది. వారి చేతుల్లో జండాలు. అవి కొన్ని

రాజకీయ పార్టీలవి. వారంతా కార్మికులు. ఆవేశం పొందాడు ప్రతాప్. గబగబా గుంపులోనికి వెళ్ళి జండాలని పీకి అవతల పారేయాలనుకున్నాడు. జీవితం నేర్పిన పాఠాల్ని బాగా ఆకళింపు చేసుకున్న అతను అడుగు ముందుకు వేయలేక పోయాడు.

"ఏయ్ మిష్టర్! బిల్లెంతయిందో రాసియ్యి!" అన్న పిలుపు వినబడలేదు అతనికి.

"నా కర్జంటు పని వుంది. కమాన్- క్విక్!" తొందరచేసాడా కారు యజమాని.

వెనక్కి తిరిగి చూసాడు ప్రతాప్.

ఆ వ్యక్తిని చూసి నిర్ఘాంత పోయాడు. అతను కూడా సంభ్రమాశ్చర్యాల్లో మునిగిపోయాడు.

"హాయ్ ప్రతాప్- నీవా?" పలకరించాడు.

ప్రతాప్ పలకక్కపోవడంతో, "నేనోయ్ చంద్రశేఖరాన్ని! గుర్తుకు రాలేదా? ఛైర్మన్ గారబ్బాయి చంద్రాన్ని!"

ఏమీ ఎరుగని వానిలా ప్రతాప్ మౌనంగా కదిలాడు. అతని వైఖరి చంద్రశేఖరానికి ఆశ్చర్యాన్ని కల్గించింది. అతని వెనుకనే వెళ్ళాడు.

సెలూన్ లోనికి పోయి బిల్లు రాసి అందించాడు ప్రతాప్. అతనికెదురుగా వున్న కుర్చీలో కూర్చుంటూ మరలా అడిగాడు చంద్రశేఖరం-

"ఇక్కడి కెప్పుడొచ్చావ్?"

"మూడు వారాలయింది!" ఎటువైపో చూస్తూ జవాబిచ్చాడు.

"ఓహ్! నాకు తెలీనే తెలీదు! నా దగ్గరి కెందుకు రాలేదు?" నొచ్చుకొంటూ అడిగాడు.

"నీవిక్కడ వుంటున్నట్టు నాకు తెలీదు!" పొడిగా చెప్పాడు.

"పద- అలా వెళ్ళి వద్దాం" అన్నాడు.

"నో ప్లీజ్! ఆరుగంటలవరకూ నా డ్యూటీ!" కటువుగా చెప్పాడు ప్రతాప్.

"ఐసీ! నీ ప్రొప్రయిటర్ నాకు తెల్సినవాడే! వాడిని అడిగి వస్తా" అంటూ బయటకు వెళ్ళాడు. ఆరుబయట నాలుగు కుర్చీలు వేసుకొని నలుగురితోనూ పిచ్చాపాటి మాట్లాడుకొంటూన్న ప్రొప్రయిటర్ను కల్సి మాట్లాడి మరుక్షణంలో తిరిగి వచ్చాడు.

"తీసుకొని వెళ్ళమన్నాడు. పద-అలా తిరిగి వద్దాం!" అన్నాడు.

ప్రతాప్ కుర్చీలోంచి లేవలేదు. అతనికి వెళ్ళాలనిపించలేదు.

అంతలో పని కుర్రవాడు వచ్చి చెప్పాడు-

"సాబ్! తమర్ని వెళ్ళమన్నారు. చినబాబుగారు వచ్చారు. ఆయన చూసుకొంటారుట."

"కమాన్ మాన్! ఏవిటింత డల్‌గా తయారయ్యావ్?" చేయి పట్టుకునిలేవదీసాడు చంద్రశేఖరం.

అయిష్టంగానే లేచాడు ప్రతాప్.

కారు బయలుదేరింది.

"ఆ స్టూడెంట్సు ప్రొసెషన్ చూస్తూంటే మన కాలేజీ జీవితం జ్ఞాపకానికి వస్తోంది కదూ!" కారుని డ్రైవ్ చేస్తూ అడిగాడు చంద్రశేఖరం.

"నీకు యిప్పుడు జ్ఞప్తికి వచ్చిందేమో కానీ నాకు అనునిత్యమూ నా కాలేజీ జీవితం కళ్ళెదుట కన్పిస్తూనే వుంది చంద్రం! కొన్ని పొరపాట్ల ఫలితాలు వెంటనే తెలియవు! చాలా ఆలస్యంగా తెలుస్తాయ్! అప్పటికంతా చెయ్యి జారిపోతుంది చంద్రం! అనాలోచనగా చేసిన కొన్ని పనులు మనుషుల జీవిత గతుల్నే మార్చి వేస్తాయ్!"

ప్రతాప్‌లోని ఆవేదనను అర్థం చేసుకొన్నాడు చంద్రం.

"అయామ్ వెరీ సారీ ప్రతాప్!" అన్నాడు అతని కళ్ళలోకి చూస్తూ.

అతని కళ్ళు ఎర్రబడివున్నాయ్. అగ్ని పర్వతం బ్రద్దలయినటుగా కనబడుతున్నాడు.

"ఆ రోజు అలా అనుకోకుండా జరిగిపోయింది ప్రతాప్! మన వాళ్ళంత పైశాచికంగా ప్రవర్తిస్తారనుక్కోలేదు. అలా అని తెలిస్తే వారితో నిన్ను వెళ్ళనిచ్చేవాణ్ణి కాదు? సమయానికి రావడానికి నాకూ కుదరలేదు! జరిగిందానికి చాలా విచారిస్తున్నా ప్రతాప్!"

ప్రతాప్ మాట్లాడలేదు.

కొన్ని నిమిషాలు మౌనంగా గడిచాయ్.

"ఇక్కడెక్కడ వుంటున్నావు?"

"ఆ బంక్‌లోనే వుంటున్నా!"

"మీ ఫాదరు?...."

"మా నాన్నగారు నేను జైల్లో వున్నప్పుడే ప్రాణ విముక్తులయ్యారు. నా లాంటి తనయుణ్ణి కన్న తండ్రికి ప్రాణాల మీద తీపి ఎలా వుంటుంది? ఏది చూసుకొని, ఎవర్ని చూసుకొని బ్రతకాలని ఆశిస్తారు?"

అతనొక వున్మాదిలా కన్పించాడు. టాంక్‌బండ్ వద్ద కారాపాడు. "ఇక్కడ కొంత సేపు కూర్చుందాం- చల్లగా వుంటుంది" అన్నాడు అతని వైపు తిరిగి.

"ఆకలితో కడుపు మండి వీధులవెంట తిరిగేవాణ్ణి తీసుకొని

వెళ్ళి ఏర్‌కండిషన్డ్ రూంలో కూర్చోబెడితే వాడి ఆకలి తీరుతుందా? ఆ చల్లదనానికి వాడి కడుపుమంట చల్లారుతుందా?"

'ఓహ్! ఇతనితో ఎలా మాట్లాడినా ఏం మాట్లాడినా లాభం లేద'నుకొన్నాడు. కారు స్టార్టు చేసాడు. ఆలోచనలో పడ్డాడు. అతని జీవితం అలా మలుపు తిరగడానికి తానూ చాలా వరకు బాధ్యుడే. అయితే తానేం చేయగలడు? ఆలోచిస్తూ కారును పోనిచ్చాడు. సిటీ పొలిమేర దాటింది కారు. అక్కడ వున్న ద్రాక్ష తోటలోనికి పోనిచ్చాడు. కారు ఆపాడు. ఇద్దరూ దిగారు.

"జరిగిందానికి చాలా విచారిస్తున్నా ప్రతాప్! నీవీ పరిస్థితికి రావడానికి పూర్తి బాధ్యత నాదే. నీ జీవితాన్ని ఎలాగూ బాగుచేయలేను. కానీ నీ కొక మార్గం చూపించాలని మాత్రం అనుకొంటున్నా. ఇలాంటి పెద్ద తోటలు నాలుగు కొని నా కప్పగించారు నాన్నగారు. ఫలితం బాగానే వుంటోంది. కానీ మానేజ్‌మెంటు చేసుకోడం తెలియక లాభాలు ఎక్కువగా సంపాదించలేక పోతున్నా. వీటిని చూసుకొనే బాధ్యత నీకు అప్పగిస్తున్నా! ఈ నాటి నుంచీ ఈ తోటలకి నీవే మానేజరువు!" మిత్రుని చేతులు పట్టుకొని చెప్పాడు చంద్రం.

అతని ఔదార్యానికి ముగ్ధుడయ్యాడు ప్రతాప్. అతనిలో ఆ క్షణంలో భగవంతుడు కన్పించాడు. అమాంతంగా కౌగిలించుకొన్నాడు.

రెండు సంవత్సరాలు గడిచాయ్. తోటల వల్ల లాభాలు పెరిగాయ్. కానీ చంద్రశేఖర్ ఆస్తి మాత్రం పెరగలేదు. కారణం అతనికి అబ్బిన దురభ్యాసాలే! మిత్రుణ్ణి మంచి దారిలోకి తేవాలని ఎంతగానో ప్రయత్నించాడు ప్రతాప్. ఫలితం లేకపోయింది.

* * *

మర్నాడు నిద్ర లేచాడు చంద్రశేఖరం. రాత్రి జరిగిన దానికి చాలా బాధ పడ్డాడు. తన తొందరపాటుకి పశ్చాత్తాపం చెందాడు. ప్రతాప్‌ను క్షమాపణ అర్థించాలనుకొన్నాడు. తిన్నగా అతని గదిలోకి వెళ్ళి చూసాడు. అతను లేడు.

"పొద్దుటే లేచి వెళ్ళి పోయారు బాబూ!" చెప్పింది పని మనిషి.

రెండు రోజులైనా అతని జాడ కనబడక పోవడంతో కలవరం చెందాడు చంద్రశేఖరం. పెట్రోల్ బంకుకి ఫోన్ చేసాడు. అక్కడకు కూడా వెళ్ళలేదని తెల్సుకొన్న చంద్రశేఖరం నిశ్చేష్టుడయ్యాడు. *